## మహాలక్ష్మీగా..

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నవరాత్రుల్లో భాగంగా 7వ రోజు మంగళవారం అమ్మవారిని మహాలక్ష్మీదేవీగా అలంకరించారు. నిర్వాహకులు, భక్తులు అమ్మవారి ఆలయాలు, మండపాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మండపాల వద్ద బతుకమ్మ సంబురాలు జరుపుకొన్నారు. మహిళలు, యువతులు కోలాటం వేసి ఆడిపాడారు.

– నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, అక్టోబర్ 8

పాలమూరు : చౌదర్‌పల్లిలో రూ.9,99,999 అలంకరణలో మహాలక్ష్మీగా అమ్మవారు..

నారాయణపేటలో కాత్యాయనీ దేవీగా దర్శనమిస్తున్న మల్లాంబిక మాత

పాలమూరులోలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మహాలక్ష్మీ అలంకరణలో ..

పెద్దచింతకుంటలో అమ్మవారిని రూ.11,11,111లతో అలంకరణ..

పేటలో లలితా త్రిపుర సుందరీదేవీగా అలంకరణలో మహాలక్ష్మీ

## మాజీ ఎమ్మెల్యే చండీయాగ పూజలు


పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మాగనూరు, సెప్టెంబర్ 8 : మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గురువారం కర్ణాటక బార్డర్‌లోని శక్తినగర్ కృష్ణానది ఒడ్డున కనకదుర్గ ఆలయంలో చండీయాగ పూజలు చేశారు. బీఆర్ఎస్ నాయకుడు శివరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాగనూరు మండలాధ్యక్షుడు ఎల్లారెడ్డి, నాయకులు ఈశ్వర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్ నిర్మాణ పనుల పరిశీలన


పోలీస్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట రూరల్, అక్టోబర్ 8 : మండలంలోని అప్పక్‌పల్లి వద్ద నిర్మాణం చేపడుతున్న నూతన రూరల్ పోలీస్‌స్టేషన్ భవనాన్ని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ మంగళవారం పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ శివశంకర్, రూరల్ ఎస్సై రాముడు, ఏఈ సాయికుమార్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

**పూజలు చేసిన ఎస్పీ**

మండలంలోని సింగారం శ్రీగిరి శిఖరంపై కొలువైన భవానీమాత ఆలయంలో దేవీనవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవరోజు అమ్మవారు శ్రీమహాలక్ష్మీమాతగా దర్శనమిచ్చారు. ఎస్పీ యోగేశ్ గౌతమ్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి పూజలు చేశారు.

## బాక్సింగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

వైష్ణవిని సన్మానిస్తున్న బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య

మహ్మదాబాద్, అక్టోబర్ 8 : మండలంలోని చౌదర్‌పల్లికిచెందిన 8వ తరగతి విద్యార్థి వైష్ణవి రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొని బంగారు పథకం సాధించడంతో మంగళవారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య, ఉపాధ్యాయులు కతలయ్య, కాశీనాథ్, విద్యార్థిని తల్లిదండ్రులు అంజిలమ్మ, నర్సిం హులుతోపాటు పాల్గొన్నారు.

## పిల్లలతో పనులు చేయిస్తే చర్యలు

కౌన్సెలింగ్ ఇస్తున్న బాలల సంరక్షణ సమితి సిబ్బంది

ఊట్కూర్, అక్టోబర్ 8 : పిల్లలను కూలీ పనులు చేయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని బాలల సంరక్షణ మండల కోఆర్డినేటర్లు శ్రావణ్, సుజాత అన్నారు. మంగళవారం పలు వురు బాలబాలికలను పత్తి పొలాలకు తర లిస్తున్న ఆ టోలను మండలకేంద్రంలో అడ్డుకొని తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది చెన్నరాయుడు, బషీర్, సామజిక కార్యకర్తలు అశోక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
My name before marriage is **UMA RANI M,** but after my marriage has changed as **PALLU GUTTA UMA** please accept my name as **PALLU GUTTA UMA** in passport application.

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**WANTED**
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

# ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు రానీయొద్దు

**నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్**

నారాయణపేట టౌన్, అక్టోబర్ 8 : వరి ధాన్యం కొను గళ్లేలో రైతులకు ఇబ్బందులు లేకుండా వ్యవసాయశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏవోలు, ఏఈవోలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏఈవోలు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. క్లస్టర్ల వారీగా కొనుగోలు కేంద్రాల పరిధిలో ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వస్తుందనే సమాచారాన్ని నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన సన్నరకం ధాన్యాన్ని ఏఈవోలు నిర్ధారించి రైతులకు టోకెన్లు ఇవ్వాలన్నారు. సన్నరకానికి బదులుగా దొడ్డు రకం ధాన్యం కేంద్రాలకు రాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు టోకెన్లు ఇవ్వాలని, వర్షానికి ధాన్యం తడువకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్, సివిల్ సప్లయ్ డీఎం దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

# కలవారి కోడలు ఉయ్యాలో.. కనక మహాలక్ష్మీ ఉయ్యాలో..

**కలెక్టరేట్, ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో బతుకమ్మ సంబురాలు**

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 8 : కలవారి కోడలు ఉయ్యాలో.. కనక మహాలక్ష్మీ ఉయ్యాలో.. కడుతున్నది పప్పు ఉయ్యాలో.. కడవల్లోనబోసి ఉయ్యాలో.. ఇద్దరక్క చెల్లెలు ఉయ్యాలో.. ఒక్క ఊరికిస్తె ఉయ్యాలో.. ఒక్కడే మాయన్న ఉయ్యాలో.. ఒచ్చెనపోయెన ఉయ్యాలో.. అంటూ బతుకమ్మ పాటలతో మహబూబ్‌నగర్ కలెక్టర్ కార్యాలయం మంగళవారం మార్మోగింది. కలెక్టర్ విజయేందిరబోయి బతుకమ్మలను పేర్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉద్యోగినులతో కలిసి బతుకమ్మఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమాల్లో డీపీఆర్వోశ్రీనివాస్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఎత్తుకున్న కలెక్టర్ విజయేందిరబోయి

మెట్టుగడ్డలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ..

**ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో..**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం మెట్టుగడ్డలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మంగళవారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'శ్రీలక్ష్మీదేవి ఉయ్యాలో సృష్టి బతుకమ్మయ్యే ఉయ్యాలో.. అంటూ అధ్యాపకులు బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి బొడ్డెమ్మలు వేస్తూ సంప్రదాయబద్ధంగా సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి పేదలకు వరం

- **ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

ఊట్కూర్, అక్టోబర్ 8 : కల్యాణలక్ష్మి పేదలకు వరంగా మారిందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో తాసీల్దార్ రవి, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రారెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సూర్య పుకాశ్‌రెడ్డి, నారాయణరెడ్డి, కృష్ణార్జున్‌రెడ్డి, యజ్ఞేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

**మాగనూరు, కృష్ణ మండలాల్లో..**

మాగనూరు, అక్టోబర్ 8 : మాగనూరు, కృష్ణ ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 205మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారాక్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ దయాకర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**156 మందికి పంపిణీ..**

మక్తల్, అక్టోబర్ 8 : స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను 156 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ సతీష్‌కుమార్, కౌన్సిలర్ సత్యనారాయణ, మొగలప్ప, రాములు కార్యాలయ సిబ్బంది, ఇతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

# రాష్ట్ర కార్యవర్గంలో 92 మందికి చోటు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 8 : పీఆర్‌టీయూ 35 వరాష్ట్రకౌన్సిల్ సమావేశంలో జిల్లానుంచి రాష్ట్ర కార్యవర్గంలో 92 మంది చోటు దక్కించుకున్నారు. ఇందులో అసోసియేట్ అధ్యక్షుడిగా 42మంది, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 29మంది ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యదర్శులుగా 21 మంది చోటు లభించింది. కోయిలకొండ మండల ప్రధాన కార్యదర్శిగా ఉన్న గోపాల్‌నాయక్ ఆ పోస్టుకు రాజీనామా చేసి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బోయపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పురుషోత్తం గౌడ్‌తోపాటు తిమ్మారెడ్డి, ఎల్లయ్య, సురేశ్‌రెడ్డి, గోవిందమ్మ, బుచ్చారెడ్డి, గాయత్రి, తదితరులు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారిని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మదన్ మోహన్ యాదవ్, సుధాకర్‌రెడ్డి, స్వామి అభినందించారు.

రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన పురుషోత్తంగౌడ్

రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన గోపాల్‌నాయక్

## గ్రామీణ తాగునీటి సరఫరాపై శిక్షణ

బాలానగర్, అక్టోబర్ 8 : గ్రామీణ తాగునీటి సరఫరాపై మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం మంగళవారం ముగిసింది. సింగిల్ ఫేస్, త్రిబుల్ ఫేస్ మోటర్ల మరమ్మతు, నీటి నాణ్యత, ప్యానెల్‌బోర్లు, ప్లంబింగ్ పనులపై అవగాహన, చేతిపంపుల నిర్వహణపై సహాయకులకు శిక్షణ ఇచ్చారు. డీఈఈ అర్చన, ఏఈఈ అభినవ్, శివకుమార్, శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించాలి

**ప్రభుత్వ మెడికల్ కళాశాల డైరెక్టర్ రమేశ్**

మహబూబ్‌నగర్, అక్టోబర్ 8 : రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, అలాగే ఆరోగ్యశ్రీపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల, జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ డైరెక్టర్ రమేశ్ సూచించారు. మంగళవారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖానలోని సూపరింటెండెంట్ సంపత్‌కుమార్ సింగ్‌తో కలిసి వివిధ విభాగాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. పని తీరు మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు. సీజన్ వ్యాధులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొత్త పీజీ సీట్ల కోసం కార్యచరణ సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో విభాగాధిపతులు హన్మంత్‌ప్రసాద్, సురేశ్, సంగీత, శ్రీకాంత్, సునీల్, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల డైరెక్టర్ రమేశ్

# విద్యారంగాన్ని పటిష్టం చేయాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 8 : ప్రభుత్వ విద్యను ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు అన్ని రకాలుగా పటిష్టం చేసి సమాజానికి నాణ్యమైన ఉచిత నిర్బంధ విద్యను అందించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ సమితి రాష్ట్ర ఈఎన్‌సీ నాయకుడు కిష్టప్ప డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఎస్‌జీవో భవన్‌లో తెలంగాణ విద్యా పరిరక్షణ సమితి ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ముఖ్యవక్తగా హాజరై మాట్లాడారు. సమావేశానికి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహా మూద్ వెంక ట్వేర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కిష్టప్ప మాట్లాడుతూ నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటుచేసే బదులుగా విద్యకుబడ్జెట్ కనీసం 20శాతం కేటాయించి ప్రభుత్వ విద్యా సంస్థలను సెమీ రెసిడెన్షియల్‌గా మార్చి అభివృద్ధిచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి, ఇప్టూ జిల్లా అధ్యక్షుడు జేఎన్ దేవదానం, కార్యదర్శి గణేశ్, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్, విజయలక్ష్మి, డీటీఎఫ్ నాయకులు శ్రీశైలం, రవీందర్‌గౌడ్, తిమ్మప్ప, పీడీఎస్‌యూ నాయకుడు సంజీవ్, టీపీఎఫ్ మన్నెంకొండ, వెంక టేశ్వర్లు, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ విద్యా పరిరక్షణ సమితి రాష్ట్ర ఈఎన్‌సీ నాయకుడు కిష్టప్ప

ఎల్‌వోసీ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే

మూసాపేట, అక్టోబర్ 8 : మండలంలోని కొమిరెడ్డిపల్లికి చెందిన యశ్వంత్‌రెడ్డి వెన్నెముక వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చేరాడు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌వోసీ కాపీని ఎమ్మెల్యే హైదరాబాద్‌లో మంగళవారం బాధితుడి తండ్రి నాగిరెడ్డికి అంద జేశారు.

## గ్రామీణ తాగునీటి సరఫరాపై శిక్షణ

బాలానగర్, అక్టోబర్ 8 : గ్రామీణ తాగునీటి సరఫరాపై మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం మంగళవారం ముగిసింది. సింగిల్ ఫేస్, త్రిబుల్ ఫేస్ మోటర్ల మరమ్మతు, నీటి నాణ్యత, ప్యానెల్ బోర్లు, ప్లంబింగ్ పనులపై అవగాహన, చేతిపంపుల నిర్వహణపై సహాయకులకు శిక్షణ ఇచ్చారు. డీఈఈ అర్చన, ఏఈఈ అభినవ్, శివకుమార్, శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి కురుమూర్తి

మహ్మదాబాద్ అక్టోబర్ 8 : కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గాధిర్యాల్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెల్ఫేర్ బోర్డును పరిరక్షించి, ప్రైవేట్ భీమా సంస్థలకు బోర్డును అప్పగించరాదని తీర్మానించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు హన్మంతు, రాములు, బుగ్గయ్య, రాములు, హన్మంతు, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన విధానంలో దరఖాస్తు చేసుకోవాలి

నారాయణపేట టౌన్, అక్టోబర్ 8 : 2024–25 విద్యా సంవత్సరానికి గానూ జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులు ఉపకార వేతనాల కోసం నూతన విధానంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు ప్రక్రియ మూడు దశల్లో ఉంటుందని, డెమో అథెంటికేషన్, బయో అథెంటికేషన్, రిజిస్ట్రేషన్ దశలు ఉంటాయన్నారు. మొదటి దశలో ఈ పాస్ వెబ్‌సైట్‌లో నూతన, రెన్యూవల్ రిజిస్ట్రేషన్‌లో భాగంగా ఆధార్ నెంబర్ సమర్పించి ఎస్ఎస్‌సీ వివరాలతో సరిచేసుకోవాలన్నారు. రెండో దశలో బయో మెట్రిక్ అథెంటికేషన్ చేయాలని, ఒకవేళ వివరాలు సరికాక పోతే విద్యార్థితో ఉన్న రికార్డు ఆధారంగా మీసేవా కేంద్రాల్లో అప్‌డేట్ చేయాలన్నారు. మూడో దశలో గతంలో మాదిరిగా ఉపకార వేతనాల వివరాలు నింపి దరఖాస్తులను సమర్పించాలన్నారు. మిగతా వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సంప్రదించాలన్నారు.

## సర్టిఫికెట్లు ప్రదానం

నీటి సరఫరా సహాయకులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న డీఈఈ

నవాబ్‌పేట, అక్టోబర్ 8 : మండలంలోని వివిధ గ్రామాల్లో నీటి సరఫరా సహాయకులుగా ఎంపికై శిక్షణ పొందిన వారికి మంగళవారం జడ్చర్ల డివిజనల్ ఇంజినీర్ అర్చన సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరామ్‌నాయక్, ఏఈ షమీయుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్‌బాల్ టోర్నీలో జిల్లాకు మూడో స్థానం

బహుమతిని అందుకుంటున్న ఉమ్మడి జిల్లా క్రీడాకారులు

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 8 : రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ టోర్నీలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టు మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నది. హైదరాబాద్‌లో ఈనెల 7, 8వ తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి సీనియర్స్ ఉమెన్స్ బాస్కెట్‌బాల్ టోర్నీలో జిల్లా జట్టు వికారాబాద్ జట్టుపై 10 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. ఈ టోర్నీలో మూడో స్థానం కైవసం చేసుకున్న జిల్లా జట్టును బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్షుడు జాకీర్ అడ్వకేట్, ప్రధాన కార్యదర్శి నుస్రుల్లాహ్ హైదర్, మీర్ ఖాజీఅలీ, మహ్మద్ ఇలియాస్, శుభన్, ఫారుక్‌ఖుఖారాం, శ్రీకాంత్, కోచ్ ఎండీ ఖలీల్ అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు.